


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 328 శనివారం 23-11-2024 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

# కేటీఆర్ జైలుకెలితే ?

తెలంగాణలో ఉద్యమ నేపథ్యం నుంచి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ గా మారాక.. తెలంగాణలో గ్రాఫ్ తగ్గిపోవడమే కాక. వాళ్ల నిజ స్వరూపాలు మెల్ల మెల్లగా బయట పడ్డాయానే బలమైన విశ్లేషణలు తెలంగాణ సర్వత్రా కొనసాగాయి, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనోద్యమంలో కెసిఆర్ చెప్పిన మాటలకు చేతలకు పొంతన లేదు అనేది పూర్తిగా బయటపడ్డది.. జేజేలు కొట్టిన జనం రెండుసార్లు తెలంగాణాను గుండు గుత్తాగా కల్వకుంట్ల కుటుంబం చేతిలో పెట్టారు. యద్భావన తద్గతి అన్నట్లు కాలక్రమేనా ఆ కుటుంబంలోని అంతర్మనిషి బహిర్గతం అయ్యాడు నమ్మిన తెలంగాణను నట్టేట ముంచి చేతులెత్తి జైలుకు సిద్ధం అంటున్నారు. తెగబడ్డోడికి తెడ్డే లింగం అనే స్థాయికి దిగజారారు.. జైలుకు సిద్ధం అంటున్న కేటీఆర్!.. కేటీఆర్ జైలుకు పంపిస్తాం అంటున్న కాంగ్రెస్... జైలుకు పంపడానికి కాంగ్రెస్ పార్టీ ఎందుకు శాసబిషలకు పాల్పడుతున్నది, ఎందుకు తాత్సారం చేస్తోంది.వివిధ విశ్లేషకుల విశ్లేషణల అనుసరించి మాట్లాడుకోవాల్సిన చారిత్రక సందర్భం

## కేటీఆర్‌ను జైలుకు పంపిడానికి సిద్ధం అంటున్న కాంగ్రెస్ పెద్దలు







### జైలుకు కేటీఆర్ వెళ్లినా! కేటీఆర్ ను కాంగ్రెస్ జైలుకు పంపించినా! గతంలో జైలుకు పోయినోళ్లు తిరిగి ముఖ్యమంత్రులయ్యారు..

### కాని కెసిఆర్ కుటుంబానికి అంత సీన్ లేదు

**తొలి సమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ :**
అవినీతి కుంభకోణాలలో జైలుకుపోయినోళ్లంతా తిరిగి పాదయాత్రలు చేసి ప్రజలతో కనెక్ట్ అయ్యారు. తిరిగి ముఖ్యమంత్రి అయ్యారు.. జైలుకుపోయినోళ్లు ముఖ్యమంత్రులు అయినో ళ్లందరూ అవినీతి కుంభకోణాలు ఆర్థిక నేరాలు చేసినోళ్లే. అనన్య త్యాగాలు రక్తతర్పణతో తడిసిన నేల ఇచ్చిన అవకాశాన్ని అపహాస్యం చేసింది చాలక,దాచింది దోచుకొని జైలుకు పోయి తిరిగి పాదయాత్ర చేసి జనాన్ని మరొకసారి బురిడీ కొట్టించి, తిరిగి అధికారంలోకి రావాలనే భ్రమల్లో కెసిఆర్ డైరెక్షన్. లో కేటీఆర్ యాక్షన్ చేస్తున్నాడు.. కానీ తెలంగాణలో వాళ్లకు అంత సీన్ లేదు..

సీఎం రేవంత్ రెడ్డిని ఓటుకు నోటు కేసులో ఇరికించి చిప్పకూడు తినిపించారు, తిరిగితనను నమ్మిన జనంతో పట్టు వదలని విక్రమాది త్యుడిలా నిటారుగా నిలబడి. రాజకీయ శక్తిగా ఎదిగాడు. పాదయాత్ర చేసి జనంతో జేజేలు కొట్టించుకున్నాడు ముఖ్యమంత్రి అయ్యాడు..

నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్ మెంట్ కుంభకోణంలో జైలుకెళ్ళాడు, ఆయన ద్వారా లబ్ధిపొందిన విద్యార్థుల తల్లి దండ్రులు ఆయన కోసంధర్నాలు చేశారు, మా నాయకుడిని వదలండి ఆ డబ్బులు మేమే కడతాము. ఆయన ద్వారా లబ్ధి పొందిన విద్యార్థులు 70దేశాల్లో ఉన్నారు మెట్రో నుండి సిబిఎన్, గచ్చిబోలి ఐటీ కారిడార్, ధర్నా చౌక్ లో ధర్నాలు చేశారు.. కేటీఆర్ వారిని అవహేళనతో అమరావతిలో చేసుకోండి తెలంగాణ లో ధర్నాలు వద్దంన్నారు నిరాకరించారు. ఆయన తిరిగి పాదయాత్ర మొదలు పెట్టాడుఅంతులేని మెజారిటీతో ముఖ్యమంత్రి అయ్యారు..

వైయస్సార్ ఒకప్పుడు పాదయాత్ర చేసి తిరిగి ముఖ్యమంత్రి అయ్యారు. జగన్ పాదయాత్ర చేశారు జనానికి కనెక్ట్ అయ్యారు తిరిగి ముఖ్యమంత్రి కాగలిగారు.. వైఎస్ షర్మిల పాదయాత్ర చేశారు. కేటీఆర్ ని కూలగొట్టగలిగి జగన్ ముఖ్యమంత్రి కావడానికి ఆమె పాదయాత్ర దోహదం చేసింది.. మాజీ ప్రధాని చంద్రశేఖర్ కూడా%ఎ% కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేశారు.. అత్యధిక మెజార్టీతో గెలిచిన బిజెపి ముందు భారత్ జోడోయాత్ర పేరున సౌత్ నుండి నార్త్ వరకు సక్సెస్ అయ్యారు.. ఈస్ట్ వెస్ట్ లో అంత పెద్దగా కనెక్ట్ కాలేదు.. ఆ నేపథ్యం చాలా రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ నిటారుగా నిలబడింది..

## అదే తరహాలో కల్వకుంట్ల కుటుంబానికి సాధ్యం కాదు

తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక..ఫక్తు రాజకీయం పేరిట ఉద్యమ ద్రోహులతో జమ కట్టిన కెసిఆర్ అధికారం ముసుగులో ఆస్తులు పోగేసుకున్నాడు.. సంక్షేమ పథకాల మాటున అంతులేని అవినీతితో నియంత, నిరంకుశ పరిపాలనను కొనసాగించారు..తెలుగుదేశం కాంగ్రెస్ పార్టీలను. అందులోని బలమైన ప్రజాప్రతినిధుతో గులాబీ గుంపును ఏర్పాటు చేసుకున్నారు. వ్యూహాత్మక దోపిడీ ఎత్తుగడలో భాగంగా ధరణితో భూములను చెరబట్టాడు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ లను ఏటీఎం గా వాడుకున్నారుఅనే అపవాదు ఉన్నది..

ప్రాజెక్టుల రీ డిజైనింగ్ , కాలేశ్వరం పేరున కోట్లు ఖర్చు చేసి అక్రమ ఆస్తులు పోగేసుకున్నారు . మల్లన్న సాగర్ లో నిరాశ్రయులైన వారిని ఆదుకోలేదు..కుటుంబం మొత్తం గా ఈ రేస్ కుంభకోణం, లిక్కర్ కుంభకోణం, ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ గంజా పలు అపవాదుల్లో కూరుకు పోయింది..ప్రతిపక్షం అనేది లేకుండా జాగ్రత్త పడ్డారు. నేరెళ్ల దళితుల సంఘటన, ఖమ్మం రైతులకు బేడీలు, ప్రశ్నాపత్రాల లీకేజీలు, ఫేక్ వ్యకులకు ఉద్యోగాలు, విద్యార్థుల ఆత్మహత్యలు,తెలంగాణ సాధానోద్యమ అమరవీరుల కుటుంబాలను గాలికొదిలారు.నూతన రాష్ట్రంలో నూతన నాయకులను తయారు చేయకుండా ఉద్యమ నాయకత్వాన్ని వెనక్కి నెట్టేశారు.. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశాడు.. అంతులేని ఆస్తులు కూడగట్టుకున్నాడు అనే చర్చలకు తవిచ్చారు.. జనం చీకొట్టారు ఇక చాలు మీ సేవలు అని ఇంటికి పంపించారు..

## ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కృత్రిమ ప్రేరేపిత

ఉద్యమాలకు తెర తీస్తానంటే.ఆయన వెనుక ఇప్పుడు ఉద్యమ శక్తులు లేరు.. తెలంగాణ ఉద్యమ సునామీ ఉధృతికి తట్టుకోలేను తెలుగుదేశం కాంగ్రెస్ జంపింగ్ లతో కాంగ్రెస్ పైన యుద్ధం చేస్తానంటే, పాదయాత్రలు, రాస్తారోకోలు ధర్నాలు, వంటావార్పులు చేస్తాను అంటే ప్రజలకు ఎండ మావిని చూసి నీళ్లు అని భ్రమించినట్లే అవుతుంది చేసిన తప్పులు ఒప్పుకోవాలి నిరాశ చెందిన ఉద్యమకారులతో దోస్తీ కట్టాలి, తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీల నుంచి వచ్చిన మాజీ ప్రజా ప్రతినిధులను వారి వారి సొంత గూళ్ళలోకి పంపాలి జరిగే పని కాదు, కాబట్టి బిఆర్ఎస్ టీఆర్ఎస్ కథ కంచికి అనే బలమైన టాక్ నడుస్తోంది

## హైదరాబాద్ ఫార్మాసిటీలో భారీగా పెట్టుబడులు



**హైదరాబాద్,నవంబర్22:** హైదరాబాద్ మహానగరంలో విశ్వనగరంగా ఎదుగుతోంది. ఇప్పటికే అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు భాగ్యనగరంలో పెట్టుబడులు పెట్టాయి. వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయి. మరికొన్ని సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు క్యూలైన్‌లో వేచి ఉన్నాయి. తాజాగా.. హైదరాబాద్ ఫార్మాసిటీలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలోని ఐదు దిగ్గజ ఫార్మా కంపెనీలు ముందుకొచ్చాయి. డాక్టర్ రెడ్డీస్, అరబిందో, హెటిరో, ఎంఎస్ఎన్, లారస్ కంపెనీలు గ్రీన్ ఫార్మాసిటీలో పెట్టుబడులు పెట్టనున్నాయి.ఈ క్రమంలోనే దేశంలో పేరొందిన ఫార్మా కంపెనీలు హైదరాబాద్ మహానగరంలో భారీ పెట్టుబడులకు ముందుకు వచ్చాయి. తమ కంపెనీల కార్యకలాపాల విస్తరణతో పాటు కాలుష్య రహితంగా ఏర్పాటు చేసే గ్రీన్ ఫార్మా కంపెనీలను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. వివిధ ఫార్మా కంపెనీల ప్రతినిధులు శుక్రవారం(నవంబర్ 22) రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో సమావేశమయ్యారు. ఎంఎస్ఎన్ గ్రూప్, లారస్ ల్యాబ్స్, గ్లాండ్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్, అరబిందో ఫార్మా, హెటిరో ల్యాబ్స్ కంపెనీల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫార్మా కంపెనీల ప్రతినిధులు తమ పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన ఎంవోయూలపై సంతకాలు చేశారు. ఈ ఆరు కంపెనీలు కలిసి దాదాపు రూ.5,260 కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి. వీటి ద్వారా ఫార్మా రంగంలో 12,490 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటికే ప్రభుత్వం గుర్తించిన ఫార్మా సిటీలో వీటికి అవసరమైన యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించనుంది. ఎంవోయూల ఒప్పందాల ప్రకారం ఎంఎస్ఎన్ లాబోరేటరీ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ తో పాటు ఆర్ అండ్ డీ సెంటర్ నెలకొల్పనుంది.

**గ్రీన్ ఫార్మాసిటీలో పెట్టుబడులు పెట్టనున్న పలు కంపెనీలు**

**ముందుకు వచ్చిన పలు దిగ్గజ కంపెనీలు**

**రూ.5,260 కోట్ల పెట్టుబడులు పెట్టనున్న సంస్థలు**

**12,490 మందికి ఉద్యోగాలు లభించే అవకాశం**

**సచివాలయంలో ముఖ్యమంత్రితో ఫార్మా ప్రతినిధులు భేటీ**

**పరిశ్రమల ఏర్పాటుకు ఎంవోయూలపై సంతకాలు**

## గడప గడపకు చేరేలా విస్తృత కార్యక్రమాలు

**ప్రజా పాలన విజయోత్సవాల్లో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం**

**7, 8, 9 తేదీల్లో ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాల్లో కార్నివాల్**

**అధికారులతో సమీక్షలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క**

**హైదరాబాద్,నవంబర్22:** ప్రజా ప్రభుత్వం అమలు చేసిన పథకాలు గడప గడపకు చేరేలా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజా పాలన విజయోత్సవాల్లో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని సూచించింది. అన్ని శాఖల అధికారులు ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలు జరపాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా నెల 30న మహబూబ్ నగర్‌లో రైతు దినోత్సవం సభ డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాలలో కన్నుల పండగగా కార్నివాల్, లేజర్ షో, పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంకల్పించారు. పండుగ వాతావరణంలో ప్రజా పాలన



విజయోత్సవాలను నిర్వహించనున్నారు. రాష్ట్రస్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పలు సూచనలు చేశారు.

# లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి



**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 22 :** డిసెంబర్ 14, 2024 న జరిగే జాతీయ లోక్ అదాలత్ ముందస్తు సమావేషం జరిగింది జిల్లా కోర్టు ఆవరణలో మహబూబాబాద్ సబ్ డివిజన్ పోలీస్ ఉన్నతాధికారులతో జరిగిన ఈ సమావేశంలో జడ్జి మాట్లాడుతూ.. జిల్లా కోర్టులో వేల సంఖ్యలో కేసులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు అన్ని కేసులను ఏకకాలంలో పరిష్కరించడం సాధ్యం కాదని అన్నారు అందుకనే మన చేతిలో ఉన్న అత్యున్నత ˘మైనటువంటి ఆయుధమైన లోక్ అదాలత్ నువినియోగించుకుని రాజీపడ గలిగే క్రిమినల్, సివిల్ భూ తగాదా, మోటార్ వాహన ప్రమాదం, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్, ఇన్సూరెన్స్, ఎక్సైజ్, విద్యుత్ చోరీ (దొంగతనాలు), ట్రాఫిక్, ఈ చలాన్ కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టుల్లో తెలియజేసి రాజీ కుదుర్చుకుని కుటుంబసభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలన్నారు.వేల సంఖ్యలో ఉన్న కేసులను రాజీ చేసుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ తిరుపతి, సబ్ డివిజనల్ పోలీస్ ఉన్నతాధికారి తిరుపతిరావు, పబ్లిక్ ప్రాసెక్యూటర్, చిలుకమారి వెంకటేశ్వర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, డి సి ఆర్ బి సి ఐ సత్యనారాయణ, కోర్ట్ కానిస్టేబుల్స్ మొదలగు వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా

# కొనుగోలు కేంద్రాల నిర్వహణ ఉండాలి

### -నిబంధనల ప్రకారం మ్యాచర్ వచ్చాకనే ధాన్యం తీసుకోవాలి



**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 22 :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశాలిచ్చారు..కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దర్లు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీర బ్రహ్మచారి, తో కలిసి ధాన్యం కొనుగోల్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు, ఎంతమంది రైతులకు డబ్బులు పేమెంట్ చేశారు, అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా కేంద్రాలు నిర్వహించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మ్యాచ్చర్ వచ్చిన తర్వాత ధాన్యం తీసుకోవాలని, కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని, గన్ని సంచులు, ఎలక్ట్రానిక్ మిషన్లు, టార్పలిన్స్, కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోళ్లు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, లారీలను, హామలిలాలు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఇంకా ఎంత ధాన్యం వచ్చే అవకాశాలు ఉన్నాయని, అంచనా వేసి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు, రైతులకు ఎలాంటి సందేహాలు ఉంటే ధాన్యం కొనుగోలు ప్రత్యేక కంట్రోల్ రూమ్ నెంబర్. 7995050789 సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో తొర్రూరు, మహ బూబాబాద్ ఆర్డీవోలు గణేష్, కృష్ణవేణి, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, కేంద్రాల ప్రత్యేక అధికారులు,కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, అన్ని మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

# ఏనుగులు పోతుంటే కుక్కలు మొరుగతాయి

### మీవి ఏనాడైనా వ్యవసాయం చేసిన మొహాలా : మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేతలపై విరుచుకుపడ్డ రేణుక

**తొలి సమయం, ఖమ్మం,నవంబర్22:** ఏనుగులు పోతుంటే కుక్కలు మొరుగుతూనే ఉంటాయి.. పట్టించుకోవాల్సిన అవసరం లేదని ప్రతి పక్షాలపై రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి హాట్ కామెంట్ చేశారు. ఖమ్మం జిల్లాలో రెండు రోజులపాటు హరీష్ రావు పర్యటన నేపథ్యంలో రేణుకా చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి వరకు కుక్కిన పేనులా ఉన్న అజయ్ నేడు మీసాలు తిప్పుతున్నాడని అన్నారు. రైతులకు బేడీలు వేసిన వాళ్ళు ఇవ్వాళ మాట్లాడుతున్నారని తెలిపారు. దుష్టశక్తులు ఏవో మాట్లాడుతున్నారని అన్నారు. కార్తీక మాసంలో అపశకునం మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఖమ్మం జిల్లాలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రతిపక్షాలను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు.ఖరీఫ్ కు రబీకు తేడా తెలియని వారు మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. పోలీసులు లేకుండా జనాల్లోకి వచ్చినా మొహాలామీవి అని కీలక వ్యాఖ్యలు చేశారు. గుట్టలు మాయం చేసిన మీరా మాట్లాడేది అంటూ మండిపడ్డారు. కోయిన్ని వెంకన్నను అడిగితే మీ పాపాలు బయట పడతాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. మీకు ప్రజల మీద సానుభూతి ఉంటే సలహాలు సూచనలు చేయండి. స్వీకరిస్తాం అన్నారు. రాష్ట్రంలో ఒక మాట దేశంలో ఒక మాట అంటూ మండిపడ్డారు. బిడ్డను జైల్ నుంచి విడిపించుకోవడానికి ఎన్ని ప్రయత్నాలు చేశారో దేశ ప్రజలకు తెలుసని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ప్రజలు చాలా హ్యాపీగా ఉన్నారన్నారు. రేవంత్ పాలన భేష్ అన్నారు. బీఆర్ఎస్ వాళ్లకు ఈర్ష్యా ద్వేషాలు పెరిగిపోయాయని మండిపడ్డారు. ఇవాళ హరీష్ రావు పర్యటననే ఓ జోక్ అన్నారు. నాగలి పట్టి దున్నిన మోహలా మీవి అన్నారు. మీ బ్రతుకులు కమిషన్ కాకతీయ, కమిషన్ భగీరథ అని తెలిపారు. మీరు మంచి చేస్తే ఎందుకు ఓడిపోయారన్నారు. బేడీలు వేసిన చరిత్ర మీది కాదా? అని ప్రశ్నించారు. ప్రజలను నానా హింసలు పెట్టింది మీరే అని మండిపడ్డారు. ఓడిపోయి ఏమి చేయాలో తెలియక ఇలాంటి జోకులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిద్రాహారాలు మని రేవంత్ పని చేస్తున్నారని తెలిపారు. మీకు ఆత్మగౌరవం ఉందా? అని మండిపడ్డారు. మీకు రాష్ట్ర ప్రయోజనాల మీద కమిట్మెంట్ ఉందా అన్నారు. మీ రాజ్యసభ సభ్యులు ఏ స్కీం తెచ్చారన్నారు. పువ్వాడ అజయ్ కు ఏమీ కనబడవు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే నాతో రా?.కలిసి నడుద్దాం అన్నారు. నేను తిరిగిన ఊళ్ళు నీవు తిరిగావా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ వాళు ౄ మోపిన భారాన్ని మీరు, మనం కట్టలిసినా పరిస్థితి అన్నారు. నెలకాగానే జీతాలు ఇస్తున్నామన్నారు. నకిలీ విత్తనాలతో సుజాతనగర్ లో రైతులు ఇబ్బందులు పడితే రైతుకు 6500 ఇప్పించానని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మే వ్యాపారులను రాష్ట్ర బహిష్కరణ చేయాలన్నారు. కొత్తగూడెంలో ఫ్రీ కండిషన్ ఎయిర్ పోర్ట్ రానుందన్నారు. ఆ రోజుల్లోనే కార్గో ప్లెయిన్ కూడా అడిగా అని గుర్తు చేశారు. ఖమ్మం జిల్లాలో అడవి అనేది లేకుండా పోయిందన్నారు. వైరాలో రైతులకు పంటల పై అవగాహన కోసం హాస్టల్ కట్టించాలని అనుకున్నామన్నారు. కొత్తగూడెం రైల్వే భూములను మనం తీసుకొని వాళ్లకు వేరే భూమి ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఖమ్మంను మర్చిపోనే పోను..నేను ఖమ్మం జిల్లా ఆడబిడ్డను.ఆ బిరుదు అది శాసిత్వం అన్నారు.

## ఛత్తీస్‌గఢ్ లోని సుక్మా జిల్లా

# భారీ ఎన్‌కౌంటర్


### ఎదురుకాల్పుల్లో పదిమంది మావోయిస్టులు మృతిచెందారు



**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 22:** కొంటాలోని బెజ్జీ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఘటనా స్థలంలో మూడు ఆటోమేటిక్ ఆయుధాలతో సహా పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. శుక్రవారం తెల్లవారుజామున ప్రారంభమైన ఈ ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నట్లు సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసులో

# కీలకతీర్పు వెలువరించిన హైకోర్ట్



**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ నవంబర్ 22:** అనర్హత విషయంలో నెలరోజుల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశిస్తూ సింగిల్ బెంచ్ తీర్పు వెలువరించింది.ఈ తీర్పుపై అసెంబ్లీ సెక్రటరీ హైకోర్టు డివిజన్ బెంచ్ ను ఆశ్రయించారు. దీనిపై వాదోపవాదాలు విన్న హైకోర్టు డివిజన్ బెంచ్ కీలక అంశాలతో కూడిన తీర్పును వెలువరించింది. అనర్హత నిర్ణయం తీసుకుంటే ఎన్ని రోజుల్లో తీసుకోవాలి అనేది అసెంబ్లీ స్పీకర్ విచక్షణాధికారం అని.. ఇందుకు ఇంత టైం అంటూ ఏమీ లేదంటూ హైకోర్టు ధర్మాసనం తీర్పు వెల్లడించింది.పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేసిన.. తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం.. పై విధంగా తీర్పు వెల్లడించింది. ఎమ్మెల్యేలపై అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకునేందుకు ఎలాంటి సమయం.. గడువు లేదని.. టైం బాండ్ అంటూ లేదంటూ వ్యాఖ్యానించింది హైకోర్టు ధర్మాసనం. సరైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కు సూచించింది హైకోర్టు బెంచ్.

# ముగిసిన రాష్ట్రపతి పర్యటన

### బేగంపేటలో గవర్నర్ తదితరుల వీడ్కోలు



**హైదరాబాద్,నవంబర్22:** భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపతి ముర్ము రెండు రోజుల హైదరాబాద్ పర్యటన ముగిసింది. రెండురోజులపాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్రపతి తిరిగి రాజధాని ఢిల్లీకి వెళ్లారు. ఈ సందర్భంగా బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మా, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, సిఎస్ శాంతికుమారి తదితరులు ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

# సీఎంకప్‌లో యోగాసనకు చోటు

### కృతజ్ఞతలు తెలిపిన టివైఎస్ఎ రాష్ట్ర నేతలు

**తొలి సమయం డెస్క్ హైదరాబాద్, నవంబర్ 22:** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న సీఎం కప్ క్రీడోత్సవాలలో యోగాకు చోటు కల్పించడం పట్ల తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్‌హర్షం ప్రకటించింది. శుక్రవారం హైదరాబాద్‌లాల్ బహుదూర్ స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి సోనీ బాలాదేవిని కలిసిన యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్, అసోసియేషన్ ప్రతినిధులు యోగ రామ్ రెడ్డి, తోట సతీష్,రవీందర్ చైర్మన్ ను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రావు మాట్లాడుతూ డిసెంబర్ మాసంలో నిర్వహించే సీఎం కప్ లో జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు యోగాసనా పోటీలు ఉండబోతు న్నాయని తెలిపారు. సీఎంకప్‌లో యోగాను చేర్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. యోగ అంతర్జాతీయ స్థాయిలో విశేష ఆదరణ పొందుతుంది. ఖేలో ఇండియా, ఖేలో ఇండియా ఉమెన్స్ నేషనల్ గేమ్స్, యూత్ గేమ్స్ ఏషియన్ పోటీలలో కూడా యోగా పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దీనివల్ల క్రీడాకారులు ఆరోగ్యవంతమైన జీవనంతో పాటు, విద్య,ఉద్యోగ రంగాలలో అవకాశాలు పొందడానికి అవకాశాలు ఏర్పడ్డాయని అసోసియేషన్ కార్యదర్శి నందనం కృపాకర్ చెప్పారు.



# భవిష్యత్తు తరాలకు అందించాల్సింది
# ఆస్తులు కాదు..మంచి వాతావరణం

**డఫోడిల్స్ పాఠశాలలో ఎన్ సీ సీ దినోత్సవ వారోత్సవాలు**

**దేశ సేవకు ఎన్‌సీసీ ఒక చక్కని వేదిక**

**డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరేందర్**

**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 22:** దేశ సేవకు ఎన్‌సీసీ అనేది ఒక చక్కని వేదిక అని డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరేందర్ అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలో డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాలలో కరస్పాండెంట్ చింతల నరేందర్,కేర్ టెకర్ వెంకటరత్నం ఆధ్వర్యంలో ఎన్‌సీసీ దినోత్సవ వారోత్సవాలు ఘనగాం నిర్వాహించి ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా చింతల నరేందర్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ఇవ్వాల్సింది ఆస్తులు కాదు... మంచి వాతావరణం అన్నారు మొక్కలు నాటడం ప్రతి విద్యార్థి జీవితంలో అలవర్చుకోవాలన్నారు విద్యార్థులు ఎన్ సి సి ద్వారా వ్యక్తిత్వ వికాసం నాయకత్వ లక్షణాలు నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను అధికమించ వచ్చని మానసికంగా, శరీరకంగా బలపడి పోలీస్, ఆర్మీ, సివిల్స్ ఉద్యోగాలపై కూడా ఆసక్తి పెరుగుతుందని అన్నారు ముఖ్యంగా సేవా దృక్పథం పెరిగి సమాజంలో సేవా చేసే అవకాశం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.




# విద్యాబుద్దులు నేర్పిన బడిపై
# పూర్వవిద్యార్థుల స్పందన

### 12 వేల ఖరీదు చేసే సౌండ్ సిస్టం బహుకరణ

**తొలి సమయం పాల్వంచ నవంబర్ 22:** ఉన్న ఊరు కన్నతల్లి, చదువు నేర్పిన గురువులు జన్మజన్మలకు మరుపురాని, మరువలేని తీపి గుర్తులు అంటారు.. అందుకే పెరిగి పెద్దయ్యాక, ఏదో ఒక రంగంలో స్థిరపడ్డాక గతించిన కాలంలోని జ్ఞాపకాలు నెమరేసుకుంటారు.. తన ఔన్నత్యానికి తానున్న స్థితికి బడిలోని గురువులే కారణంగా భావిస్తారు.. అందుకే చదివిన స్కూలుకు తోచిన సహాయం చేయడం ఆనవాయితీ, మరియు స్ఫూర్తి దయాకం, అలాంటి సందర్భమే పాల్వంచ మండలంలోని యానం బైలు జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్లో చోటు చేసుకున్నది.. పాల్వంచ మండలంలోని యానం బైలు జిల్లా పరిషత్ స్కూల్ 2008-2009 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు తమ వంతుగా పాఠశాలకు ఉపయోగపడే సౌండ్ సిస్టమును బహుకరణ చేశారు. సౌండ్ సిస్టం విలువ 12000 ఉంటుందని అన్నారు. విద్యాబుద్ధులు నేర్పిన తమ స్కూలుకు తమ వంతుగా సహాయం చేయడం వలన పొందిన సంతోషము వెలకట్టలేనిదని అన్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బుడగం రవి బొప్పిశెట్టి హరేష్, షేక్ హజార్, ఎదునూరి సతీష్, ఆవుల సాగర్కొంపెల్లి నరేష్,ఏనుగు సంపత్,గుమ్మడి స్వప్న మరియు పాఠశాల యజమాన్యం విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు



### మొగుళ్ళపల్లిలో ప్రజా పాలన
## విజయోత్సవాలపై కళాజాత
### మైస ఎర్రన్న కళాబృందంచే సాంస్కృతిక ప్రదర్శన

**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 22:**




రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి డిసెంబర్ 7 నాటికి ఏడాది పూర్తి కావస్తున్న సందర్భంలో..రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలన విజయోత్సవాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుంది. ఈ క్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, డిపిఆర్ఓ శ్రీనివాసుల ఆదేశాల మేరకు మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో మైస ఎర్రన్న కళాబృందంచే సంక్షేమ పథకాలపై సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టి..ప్రజలను చైతన్యవంతులను చేయడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి నరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు మైస ఎర్రన్నతో పాటు దుప్పటి రవి, మంకాల యాకూబ్, ఎండి ఖలీల్ పాషా, కొండపర్తి స్వప్న, కంచర్ల శ్యామల, బండారి అనిత, గడ్డం రజిత, చంటి తదితరులు పాల్గొన్నారు.

### మహబూబాబాద్ జిల్లా కోర్టులో
## ఫస్ట్ ఎయిడ్ క్లినిక్

**- ప్రారంభించిన న్యాయమూర్తులు సురేష్, తిరుపతి**

**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 22 :** గౌరవ తెలంగాణ హైకోర్టు వారి ఆదేశాల మేరకు జిల్లా వైద్య శాఖ వారి సహకారంతో మహబూబాబాద్ జిల్లా కోర్టులో ప్రధమ చికిత్స కేంద్రాన్ని ఈరోజు ప్రారంభించారు. కోర్టుకు వచ్చిన కక్షిదారులలో మహిళలు, వృద్ధులు, పిల్లలు అత్యవసర పరిస్థితులలో ఏదైనా వైద్య సహాయం కావలసి వస్తే వినియోగించుకునేందుకు అనుగుణంగా ప్రధమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సురేష్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, జిల్లా కోర్టు పరిపాలనాధికారి క్రాంతి కుమార్ పాల్గొన్నారు.



### ప్రజాపాలన ప్రచార రథాలు ప్రారంభం



**తొలి సమయం ఇల్లందు నవంబర్ 22 :** రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశాల మేరకు ప్రజాపాలన విజయోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం విజయవంతంగా ప్రవేశపెట్టి అమలుపరుస్తున్న ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించేందుకు రెండు ప్రచార రథాలను అందుబాటులోకి తెచ్చారు. శుక్రవారం వాటిని ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, సుజాతనగర్ మండల పరిధిలో తహసిల్దార్ శిరీష ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక మండలి కళాజాత బృందాలు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఆట పాటలతో ప్రదర్శనలు ఇస్తూ ప్రజలకు వివరిస్తున్నారు.

# రేవంత్ వర్సెస్ కేటీఆర్ చుట్టూ తెలంగాణ రాజకీయం





**తొలి సమయం హైదరాబాద్,**
తెలంగాణ రాజకీయం గత కొద్దిరోజులుగా రేవంత్ వర్సెస్ కేటీఆర్‌గా నడుస్తోంది. ఓవైపు గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, అసమర్థ పాలనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తుంటే.. అధికారంలోకి వచ్చి ఏడాదవుతున్నా సీఎం రేవంత్‌కు పాలన చేతకావడంలేదని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ టార్గెట్ చేయగా.. కేటీఆర్‌ను కాంగ్రెస్ టార్గెట్ చేస్తోంది. రెండు పార్టీల కంటే ఇద్దరు వ్యక్తుల మధ్య వార్‌గా తెలంగాణ రాజకీయాల్లో గత కొద్దిరోజులుగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఊచలు లెక్కపెట్టాల్సి వస్తోందంటూ రేవంత్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. భారత రాష్ట్ర సమితి రాజకీయ వ్యూహం పక్కా ప్లాన్ ప్రకారం వెళ్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కన్నా రేవంత్ రెడ్డినే ఎక్కువ టార్గెట్ చేస్తోంది. ఒక్కో సారి కాంగ్రెస్ పార్టీని రేవంత్ నాశనం చేస్తున్నారని రాహుల్ కు చెబుతున్నారు కేటీఆర్. గాంధీభవన్ లో గాడ్సే అని.. గాడ్సే శిష్యుడు రేవంత్ అని తాజాగా కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని ప్రత్యేకంగా బలహీనం చేయాల్సిన పని లేదు..రేవంత్ ను బలహీనం చేస్తే చాలని బీఆర్ఎస్ భావిస్తోంది. హైకమాండ్ వద్ద రేవంత్ పలుకుబడి తగ్గించగలిగితే..ఆయన పనైపోయినట్లేనని తమ పని సులువు అవుతుందని అనుకుంటున్నారు. కేసీఆర్‌కు ఎదురు లేదు అనుకున్న రోజుల్లో.. ఆయనకు పోటీగా ఉన్న నేత దరిదాపుల్లో లేరు. అయితే కింది స్థాయి నుంచి వచ్చిన రేవంత్ రెడ్డి పదేళ్లలోనే సీన్ మార్చేశారు. కేసీఆర్ కు తానే ధీటైన నేత అని నిరూపించారు. దీంతో ప్రజలు ఆయన వైపు మొగ్గారు. కేసీఆర్ ని గద్దె దించి సీఎం పీఠం అయన ఎక్కారు. ఒక వేళ రేవంత్ కాకపోతే కాంగ్రెస్ పార్టీలో కేసీఆర్ కు ధీటైన నేత ఎవరూ లేరన్న అభిప్రాయం ఉండేది. 2014, 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోవడానికి అదే కారణమని 2023లో గెలవడానికి కేసీఆర్ ధీటైన నాయకత్వం ఉండటమే కారణమని రాజకీయ విశ్లేషకులు చెబుతారు. రేవంత్ రెడ్డి ఇంకా యాభైల్లోనే ఉన్న నాయకుడు. ఆయన ఇప్పుడు సీఎంగా స్థిరపడిపోతే తెలంగాణలో ఆయనకు మించిన లీడర్ ఉండరు. ఈ విషయం రాజకీయాల్లో పండిపోయిన బీఆర్ఎస్ అధినేతకు తెలియనిది కాదు. ప్రస్తుతానికి రేవంత్ కు ఉన్న పవర్ హైకమాండ్ వద్ద ఉన్న పలుకుబడితో ముడిపడి ఉంది. ఆయనను హైకమాండ్ వద్ద బలహీనపరిస్తే ఆటోమేటిక్ గా తెలంగాణలోనూ బలహీనమవుతారని అప్పుడు కాంగ్రెస్ కూ దిక్కుండనది బీఆర్ఎస్ పెద్దలు ఆలోచిస్తున్నారు. అందుకే ఏకపక్షంగా రేవంత్ కుటుంబాన్ని టార్గెట్ చేస్తున్నారు. ఆయనతో పాటు కొడంగల్ నియోజకవర్గాన్ని సోదరుని తరపున చూసుకుంటున్న రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డిపైనా ఆరోపణలు చేస్తున్నారు. ఆయన కుటుంబసభ్యులపై పదే పదే ఆరోపణలు చేస్తున్నారు. విషయం ఉన్నా లేకపోయినా దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదులు చేసి ఏదో జరుగుతోందన్న అభిప్రాయం కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ వ్యూహం రేవంత్ రెడ్డి కి అర్థమై ఉంటుంది. కాంగ్రెస్ పార్టీని కాదని తనను టార్గెట్ చేస్తున్నారని.. తన కుటుంబాన్ని టార్గెట్ చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీని దెబ్బకొట్టాలని అనుకుంటున్నారని ఆయనకు సులువుగానే అర్థమైపోయి ఉంటుంది. అందుకే విజయోత్సవ సభల్లో రేవంత్ కేసీఆర్ పై తీవ్రంగా విరుచుకుపడుతున్నారు. తాను బీఆర్ఎస్ ను తొక్కకుంటూ వచ్చానని మరోసారి మొలకెత్త నీయనని హెచ్చరికలు జారీ చేశారు. అంటే.. తెలంగాణ రాజకీయం రేవంత్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్లుగా మారడం స్పష్టమైంది. ఐతే, బీఆర్ఎస్‌కు అర్థంకాని విషయం ఏమిటంటే..ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానం మునపటిలా బలంగా లేదు. పైగా, రేవంత్‌ని దించేస్తే. ఆ స్థాయి ప్రజాకర్షణ కలిగిన నేత ఎవరు? ఈ ప్రశ్నకు కాంగ్రెస్ అధిష్టానం దగ్గర సమాధానం లేదు..అదే రేవంత్ బలం..బీఆర్ఎస్‌కు ఇప్పటికే ఈ విషయం అర్థం కావాలి.

# ఒప్పందం సెకీతోనే..

## అదానీతో వివాదంతో సంబంధం లేదు

## ఏపీ డిస్కంల మధ్య జరిగిందని స్పష్టం చేసిన వైఎస్సార్సీపీ

**అమరావతి,నవంబర్22**
అదానీ గ్రూప్‌తో తమ ప్రభుత్వానికి ప్రత్యక్ష ఒప్పందం లేదని, 2021లో కుదిరిన విద్యుత్ విక్రయ ఒప్పందం సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఈసీఐ), ఏపీ డిస్కంల మధ్య జరిగిందని వైఎస్సార్సీపీ స్పష్టం చేసింది. వైసీపీ హయాంలో ఆంధ్రప్రదేశ్లో సోలార్ పవర్ కాంట్రాక్టుల కోసం లంచాలు ఇచ్చారనే ఆరోపణలపై అదానీ గ్రూప్పై అమెరికా న్యాయశాఖ అభియోగాలు మోపడంపై జగన్ మోహన్ రెడ్డి పార్టీ స్పందించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. 7,000 మెగావాట్ల విద్యుత్ సేకరణకు 2021 నవంబర్లో ఏపీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ఆమోదం తెలిపిందని, ఆ తర్వాత ఎస్ఈసీఐ, ఏపీ డిస్కమ్ల మధ్య 2021 డిసెంబర్ 1న పవర్ సేల్ అగ్రిమెంట్ (పీఎస్ఏ) కుదిరిందని పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. ఖరీదైన సౌర విద్యుత్ కొనుగోలుకు ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన గుర్తుతెలియని అధికారులకు లంచాలు ఇచ్చినట్లు అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ సహా మరో ఏడుగురిపై అమెరికా న్యాయ శాఖ అభియోగాలు మోపింది. 2021, 2022 సంవత్సరాల్లో అదానీ ప్రభుత్వ అధికారులను వ్యక్తిగతంగా కలుసుకుని ఎస్ఈసీఐతో విద్యుత్ విక్రయ ఒప్పందాలపై సంతకాలు చేయడానికి లంచాలు ఇచ్చారని యూఎస్ అటార్నీ కార్యాలయం తెలిపింది. చర్చ జరిగిన సమయంలో ఆంధ్రప్రదేశ్ లో వైఎస్సార్ కాంగ్రెస్ అధికారంలో ఉంది. సెకీగా పిలిచే ఎస్ఈసీఐ భారత ప్రభుత్వ సంస్థ అని పేర్కొనాల్సిన అవసరం ఉందన్నారు.

ఏపీ డిస్కంలకు, అదానీ గ్రూపునకు చెందిన సంస్థలతో సహా మరే ఇతర సంస్థల మధ్య ప్రత్యక్ష ఒప్పందం లేదని వైసీపీ గుర్తు చేస్తోంది. అందువల్ల అభియోగాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై చేసిన ఆరోపణలు సరికాదు' అని వైఎస్సార్సీపీ పేర్కొంది. ఎస్ఈసీఐతో పీపీఏకు సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ కూడా ఆమోదం తెలిపిందని, 2024-25 ఆర్థిక సంవత్సరం నుంచి ప్రారంభమయ్యే 3,000 మెగావాట్లు, 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభమయ్యే 3,000 మెగావాట్లు, 2026-27 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభమయ్యే 1,000 మెగావాట్ల ట్రాన్స్మిషన్ సిస్టంతో 25 ఏళ్ల కాలానికి కిలోవాట్‌కు రూ. 2.49 చొప్పున 7,000 మెగావాట్ల విద్యుత్ను ఎస్ఈసీఐ నుంచి కొనుగోలు చేసేందుకు గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని ఆ పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. ఇంత చౌక ధరకు విద్యుత్ ను కొనుగోలు చేయడం వల్ల రాష్ట్రానికి ఏటా రూ. 3,700 కోట్లు ఆదా అవుతాయని, ఈ ఒప్పందం 25 ఏళ్ల కాలానికి ఉన్నందున ఈ ఒప్పందం వల్ల రాష్ట్రానికి కలిగే మొత్తం ప్రయోజనం అపారంగా ఉంటుందని పేర్కొంది.

వైఎస్సార్సీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి నేడు బెంగళూరుకు వెళుతున్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత జగన్ ఎక్కువగా బెంగుళూరులోనే ఉంటున్నారు. శుక్రవారం ఉదయం 10.30 నిమిషాలకు గన్నవరం నుంచి బెంగుళూరు వెళ్లనున్నారు.

# డిసెంబర్ నుంచి అమరావతి పనులు వేగవంతం

**మూడేళ్లలో అమరావతికి కచ్చితమైన రూపురేఖలు ఇస్తాం**

**మూడేళ్లలో 50వేల కోట్ల ఖర్చుకు సిద్ధం**

**పోలవరాన్ని జాతికి అంకితం చేస్తాం**

**పోలవరం కూడా 2027నాటికే పూర్తి**

**విజన్ 2047 లక్ష్యాలను వివరించిన సీఎం చంద్రబాబు**

**ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా**

**అమరావతి,నవంబర్22:** ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. ఉభయ సభలను నిరవధికంగా వాయిదా వేశారు. అయితే, బడ్జెట్‌పై చర్చలో భాగంగా.. అసెంబ్లీ సమావేశాల ఆఖరి రోజు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు.. అసెంబ్లీలో సుదీర్ఘ ప్రసంగం చేసిన చంద్రబాబు.. స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా స్వర్ణాంధ్ర -2047 డాక్యుమెంట్‌ను వివరించారు. ఇందులో విజన్ 2027 కూడా ప్రకటించారు. అంటే 2027 నాటికి అమరావతి ఎలా ఉండబోతోంది. పోలవరం నిర్మాణం పరిస్థితి ఏంటనే దానిపై క్లియర్ కట్ ప్రజెంటేషన్ ఇచ్చారు సీఎం చంద్రబాబు.. అంతేకాకుండా.. డిసెంబర్ నుంచి అమరావతి పనులు పరుగులు పెట్టనున్నాయని..మూడేళ్లలో అమరావతికి కచ్చితమైన రూపురేఖలు ఇస్తామన్నారు. 6, 9, 12, 30నెలల చొప్పున భవనాల నిర్మాణాలకు డెడ్‌లైన్స్ తోపాటు.. మూడేళ్లలో 50వేల కోట్ల ఖర్చుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. పోలవరం కూడా 2027నాటికే పూర్తి, జాతికి అంకితం చేస్తామని.. సభలో విజన్ 2047తోపాటే 2027లక్ష్యాలను సీఎం చంద్రబాబు వివరించారు..ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. వచ్చే ఎన్నికల గురించి, సీఎం ఎవరు ఉంటారన్నదానిపై కూడా క్లారిటీ చ్చారు.. ఐదోసారి కూడా ముఖ్యమంత్రిగా వస్తానంటూ చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. అంటే.. వచ్చే సారి కూడా తానే ముఖ్యమంత్రి అంటూ చెప్పకనే చెప్పారు.సీఎం చంద్రబాబు.. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు 4.0 వెర్షన్ ఇప్పుడే మొదలైందన్న చంద్రబాబు.. ఐదోసారి కూడా తానే ముఖ్యమంత్రిగా వస్తానంటూ ధీమా వ్యక్తంచేశారు. మంచి చేసే వారిని ప్రజలు మళ్లీ మళ్లీ గెలిపిస్తారన్న చంద్రబాబు.. కొన్ని రాష్ట్రాలలో ఒకే పార్టీ 30 ఏళ్లు పాలించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ నినాదంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని.. టీమ్ లీడర్‌గా తాను పనిచేస్తానని.. మిగతా సభ్యులు కూడా ఇందుకోసం కృషి చేయాలంటూ సీఎం చంద్రబాబు సూచించారు. ఎమ్మెల్యేలంతా.. తమ తమ నియోజకవర్గ పరిధిలోనూ విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలని సూచించారు.ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. పదిరోజుల పాటు జరిగిన సమావేశాలు శుక్రవారంతో ముగిసాయి. దాదాపు 60 గంటలపాటు సమావేశాలు జరిగాయని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ సమావేశాల్లో 21 బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. ఈ సమావేశాల్లో 120 మంది సభ్యులు ప్రసంగించారని వివరించారు. సమావేశాల్లో చివరి రోజు మూడు బిల్లులకు ఆమోదం తెలిపింది. వీటిలో విశాఖ డెయిరీ అక్రమాలపై సభాసంఘం వేయాలని నిర్ణయించామని స్పీకర్ వెల్లడించారు. 75 ప్రశ్నలకు మంత్రులు సమాధానం చెప్పారని వివరించారు. ఏపీ కౌన్సిల్ సమావేశాలు సైతం శుక్రవారంతో ముగిసాయి.

# కేబినెట్ విస్తరణకు ప్రభుత్వం కసరత్తు

**- మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల అనంతరం విస్తరణ!! - మైనారిటీలకు ప్రాధాన్యత ఇవ్వనున్న అధిష్టానం**

**- యువతకు అధిక అవకాశాలు కల్పించాలని కసరత్తు - కొందరి శాఖలలలో మార్పు కూడా ఉండే అవకాశం**

**హైదరాబాద్,నవంబర్22:** ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న కేబినెట్ విస్తరణకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తుండటంతో దానికంటే ముందే ముహూర్తం ఫిక్స్ కానుంది. ఆ తర్వాతా అసెంబ్లీ సమావేశాలు డిసెంబర్ 9 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో రైతు, కుల గణన సర్వే, మరియు ఆర్ ఓ ఆర్ చట్టంపై చర్చ జరగనుంది.
ప్రభుత్వం ఇప్పటికే అనేక కీలక అంశాలను ఈ సమావేశాల్లో ముందుకు తీసుకురావడానికి సిద్ధమవుతోంది.డిసెంబర్ 7తో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన పదవీకాలంలో ఏడాది పూర్తి చేయనుంది. ఈ సందర్భంగా మంత్రివర్గ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల అనంతరం ఈ ప్రక్రియ వేగం పుంజుకోనుందని తెలుస్తోంది. నిజామాబాద్, ఆదిలాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి వంటి జిల్లాలకు ప్రస్తుతం కేబినెట్‌లో ప్రాతినిధ్యం లేకపోవడం, విస్తరణను మరింత కీలకంగా మారుస్తోంది.ఈ మంత్రివర్గ విస్తరణలో మైనారిటీలకు ప్రాధాన్యత ఇవ్వాలని, యువతకు అధిక అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి ఒక బెర్త్ కచ్చితంగా ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. విస్తరణలో తోడుగా కొన్ని శాఖల మార్పు కూడా ఉండే అవకాశం ఉంది. మొత్తం 6 మంత్రివర్గ స్థానాల కోసం 10 మంది ఎమ్మెల్యేలు పోటీ పడుతున్నారు. అదిలాబాద్ నుంచి ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వివేక్, గడ్డం వినోద్‌బీ నిజామాబాద్ నుంచి సుదర్శన్ రెడ్డి, మదన్ మోహన్ రావుబీ మహబూబ్ నగర్ మక్తల్ నుండి వాకిటి శ్రీహరి పేర్లు పరిశీలనలో ఉన్నాయి.

## నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ కు సన్మానం



**తొలి సమయం, సైదాపూర్, నవంబర్ 22**
మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గా దొంత సుధాకర్ నియామకం జరగ్గా,పలువురు మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ ను గురువారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో వెన్నంపల్లి పాక్స్ మాజీ చైర్మన్ సారబుడ్ల రాజిరెడ్డి,గుండ్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమల్ల తిరుపతిరెడ్డి,తదితరులు శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## టెన్త్ జోనల్ మీట్‌కు సహకరించినందుకు మొగురం రమేష్‌కు సన్మానం

**దేవంపల్లి గురుకులంలో జోనల్ మీట్ ను సక్సెస్ చేసిన ప్రిన్సిపాల్ జగన్నాథం**

**అంబేద్కర్ స్ఫూర్తితో విద్యార్థులు చదువుకోవాలి**

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవ రత్న అవార్డు గ్రహీత మొగురం రమేష్**



**తొలి సమయం కరీంనగర్, నవంబర్ 22**
సాంఘిక సంక్షేమ గురుకులము మానకొండూరు దేవంపల్లిలో నవంబర్ 11 నుంచి 14 వరకు 10 వ జోనల్ మీట్ క్రీడలు జరిగాయి.. ఈ క్రీడలను ప్రిన్సిపల్ గోలి జగన్నాథం ఎంతో సమర్థవంతంగా నిర్వహించి అందరి మన్ననలు పొందారు. ఇన్చార్జిగా ప్రిన్సిపాల్ గా చార్జి తీసుకున్న ఒక నెలలో అనేక సవాల్లను దాటుకుంటు జోనల్ మెట్ ను సక్సెస్ చేయడం పట్ల దేవంపల్లి పేరెంట్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా 10 వ జోనల్ స్పోర్ట్స్ కు సహకరించిన సీనియర్ స్వేరో , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవ రత్న అవార్డు గ్రహీత మొగు రం.రమేష్ కు గురువారం ఉదయం శాలువా కప్పి ఘన సన్మానం దేవంపల్లి గురుకుల ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ విద్యార్థులంతా భారత రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత చదువులు చదువుకోవాలని పిలుపునిచ్చారు. చదువుకుంటేనే సమాజంలో గౌరవ మర్యాదలు దొరుకుతా యని తెలిపారు.గురుకులంలో విద్యార్థులు ఎంత కష్టపడి చదువుకుంటే అంత రేపు సమాజంలో గౌరవంగా జీవిస్తారని తెలిపారు. గురుకులంలో నేర్పే క్రమశిక్షణ, విద్య బోధన ఏ ప్రైవేట్ పాఠశాలలో దొరకదు అన్నారు. ఉపాధ్యాయులను గౌరవిస్తూ మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ కొమురయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ రబియా, సీనియర్ టీచర్ శ్రావ్య, టీచర్లు చారి, ఆంజనేయులు, బాబు, పి ఈ టీ లు శివప్రసాద్, ప్రవీణ్, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు రేణిగుంట బాబు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ లు, ఉపాధ్యాయులు , ఉపాధ్యాయినీలు తదితరులు పాల్గొన్నారు

## ధర్మవరంలో సిఆర్‌పిఎఫ్ మెడికల్ క్యాంపు

**తొలి సమయం చర్ల, నవంబర్ 22**



151 బెటాలియన్ సిఆర్‌పిఎఫ్ శుక్రవారం సివిక్ యాక్షన్ ప్రోగ్రాం శిబిరాన్ని ఏర్పాటు చేసారు. డాక్టర్ నీరజ్ పాండే నాయకత్వంలో మరియు రాజీవ్ కుమార్ (కమాండెంట్ 151 బి యెన్) మార్గదర్శకత్వంలో, 151 బియెన్‌సిఆర్‌పిఎఫ్ పమేడ్ ఫీల్డ్ హాస్పిటల్ సిబంది తో ధర్మవరం గ్రామం లో మెడికల్ క్యాంపు పెట్టారు ఈ కార్యక్రమంలో అధికారులు, ధర్మవరం గ్రామ సర్పంచ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ అయోధ్య సింగ్ (సెకండ్‌ఇన్‌కమాండ్),కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ మెడికల్ క్యాంపు లో ధర్మవరం ప్రజలు పాల్గొని సీసొనాల్ వ్యాధులతోపాటు దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స తీసుకోవటం జరిగింది.

## పీపీపీ మోడల్‌లో టూరిజం అభివృద్ధి

**పెట్టుబడిదారులకు రాయితీలు**

**అమరావతి,నవంబర్22:** ఏపీ ప్రభుత్వం టూరిజంపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. పర్యాటకులను ఆకర్షించేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా పీపీపీ విధానంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం ద్వారా ఏపీ టూరిజం మరింత అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) మోడల్‌లో టూరిజం అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. టూరిజంలో ప్రైవేటు వ్యక్తులకు అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టనుంది. పెట్టుబడిదారులను ఆకర్షించేలా రాయితీలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గురువారం కొత్త టూరిజం పాలసీని పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ శాసన మండలిలో ప్రకటించారు. కొత్త టూరిజం పాలసీ ద్వారా పర్యాటక రంగంలో అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టనున్నామని వివరించారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని మంత్రి దుర్గేష్ వ్యాఖ్యానించారు. నూతన పర్యాటక పాలసీతో పర్యాటక రంగానికి నూతనోత్తేజం వచ్చిందన్నారు. రాబోయే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పర్యాటక రంగంలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. పీపీపీ విధానంలో రాష్ట్ర పర్యాటక రంగం అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు.

## త్వరలో ఆర్టీసీలో 7వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

**ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు వెల్లడి**

**అమరావతి,నవంబర్22:** ఆంధ్రప్రదేశ్ రోడ్డు ట్రాన్స్ పోర్టు కార్పొరేషన్ (ఏపీఎస్ ఆర్‌టీసీ)లో భారీగా ఉద్యోగాల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఏపీఎస్ ఆర్టీసీలో 7 వేల ఉద్యోగాలకు పైగా భర్తీకి త్వరలో చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు తాజాగా తెలిపారు. ఆర్టీసీ నెల్లూరు జోనల్ ఛైర్మన్‌గా సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి నవంబరు 21న బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ఉద్యోగాల భర్తీపై సమాచారాన్ని వెల్లడించారు. అలాగే పర్యావరణానికి అనుకూలంగా ఉండేలా విద్యుత్తు బస్సులు కొనుగోలు చేయనున్నామని వెల్లడించారు. అందిన సమచారాం మేరకు ఆర్టీసీలో మొత్తం 7,545 పోస్టులు భర్తీ చేసేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఆర్టీసీలో ఉన్న ఖాళీలపై వివరాలను ప్రభుత్వానికి సమర్పించింది. 18 కేటగిరిల్లో 7,545 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు నివేదికలో వెల్లడించింది.నియామక ప్రక్రియ త్వరలోనే ప్రారంభంకానుంది.కేటగిరీల వారీగా ఖాళీల వివరాలు చూస్తే.. డ్రైవర్ పోస్టులు 3,673, కండక్టర్ పోస్టులు 1,813, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు 656, అసిస్టెంట్ మెకానిక్, శ్రామిక్ పోస్టులు 579 వరకు ఉన్నాయి.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101